# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# యేసు గ్రుడ్డివానిని స్వస్థపరచుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

బర్తిమయి అను గ్రుడ్డి భిక్షకుడు యెరికో పట్టణములో త్రోవపక్కను కూర్చుని భిక్షమడుగుకొనేవాడు. దయగల కొందరు మనుష్యులు ఇచ్చే నాణేలు, ఆహారముతో అతడు బ్రదికేవాడు. అతడు గ్రుడ్డివాడైనందుచేత



పనిచేయలేక భిక్షమెత్తుకొనేవాడు.

ఒక దినమున అతడు త్రోవపక్కను కూర్చుండగా అనేకమంది నడుచుచున్న శబ్దమువిని అక్కడ ఏంజరిగిందో తెలుసుకోగలిగాడు.



నజరేయుడైన యేసు ఆ పట్టణమునకు వచ్చాడని అందుకే జనసమూహములు ఆయనను వెంబడిస్తున్నాయని అతడు తెలుసుకొన్నాడు.





"యేసూ, దావీదు కుమారుడా, నన్ను కరుణించుము" అని అతడు వేడుకొన్నాడు. యేసు మాత్రమే తనకు సహాయము చేయగలడని అతడు ఎందుకు అనుకొన్నాడు?



బహుశా అతడు యేసు స్వస్థపరచిన కొంతమంది మూగ, చెవిటి, కుంటి మరియు తనలాంటి గ్రుడ్డివారి గురించి అతడు విని ఉంటాడు. అతడు గొప్ప ఆశతో మరలా "దావీదు కుమారుడా, నన్ను కరుణించమని" కేకలు వేశాడు.



ఒక విషయం బర్తిమయికి స్పష్టముగా తెలుసు, తాను యిప్పుడు సహాయం పొందుకోలేకపోతే ఇక తన జీవితమంతా గ్రుడ్డివాడిగానే మిగిలిపోవలసివస్తుంది. మరలా అదే త్రోవలో యేసు రాకపోవచ్చు.



అతడు
యింకనూ కేకలు
వేయుచుండగా
ప్రజలు
ఊరకుండుమని
అతనికి సంజ్ఞలు
చేశారు.



కాని బర్తిమయి తనను
కరుణించమని మరి ఎక్కువగా
కేకలు వేసాడు. అకస్మాత్తుగా యేసు
ఆగి ఆ గ్రుడ్డివానిని తన
యొద్దకు తెమ్మని
ఆజ్ఞాపించాడు.







అక్కడున్న వారు అతనితో-
ధైర్యము తెచ్చుకొనుము, ఆయన
(యేసు) నిన్ను పిలుచుచున్నాడని
చెప్పారు.

అప్పుడు బర్తిమయి తన బట్టను తీసి పారవేసి, దిగ్గున లేచి యేసు వద్దకు వచ్చాడు.



"నేను నీకేమి చేయవలెనని నీవు కోరుచున్నావు?" అని యేసు అతనిని అడిగాడు. నీవైతే యేసును ఏమి అడిగి ఉండేవాడివి? విస్తారమైన ధనమును, వస్త్రములను ఇవ్వమని యేసును అడిగేవాడివా? వాటిని గురించి బర్తిమయి చింతిస్తున్నాడా?



లేదు, గ్రుడ్డివాడైన బర్తిమయి యేసును బంగారము, వస్త్రముల గురించి అడుగలేదు. తనకు ఏమికావాలో బర్తిమయికి తెలుసు.



"ప్రభువా, నాకు చూపును దయచేయుము" అని బర్తిమయి యేసును వేడుకొన్నాడు. దేవుడు సృష్టించిన వృక్షములు, ...



... పక్షులను ఆయన సృష్టిని తన కన్నులతో చూడాలనుకొన్నాడు. తాను భిక్షమెత్తుకొనకుండ తనకు తానుగా బ్రదకడం కోసం తనకు చూపు కావాలనుకొన్నాడు.



అప్పుడు యేసు బర్తిమయితో–"నీవు వెళ్ళుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని  చెప్పాడు."



వెంటనే వాడు చూపును పొంది యేసును వెంబడించాడు. అది బర్తిమయి జీవితములో ఒక ప్రత్యేకమైన సందర్భం. "దేవుడు నన్ను అద్భుతముగా బాగుచేశాడని" అతడు చెప్పగలిగాడు.



జరిగినదానిని చూచినపుడు ప్రజలు దేవుని
స్తుతించారు. మరియొకసారి
గ్రుడ్డివానికి చూపునిచ్చిన
దేవుని కుమారుడైన
యేసు అద్భుతశక్తిని
ప్రజలు
చూశారు.



# యేసు గ్రుడ్డివానిని స్వస్థపరచుట

ఈ కథను మనము బైబిలులో

మార్కు 10, లూకా 18, యోహాను 9 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16